గేటెడ్ కమ్యూనిటీలో వ్యర్థాలకు చెక్

- ఘన, ద్రవ వ్యర్థాలకు పరిష్కారంగా ఐఐసీటీ ఏపీసీ విధానం
- ఆధునిక విధానాల నేపథ్యంలో వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): నివాస సముదాయాల్లో ఉత్పత్తన్న మయ్యే వ్యర్థాలను రీసైకిల్ చేసేలా ఐఐసీటీ డెవలప్ చేసిన యాక్సిలరేటెడ్ ఎనరోబిక్ కంపోస్టింగ్ విధానం అందుబాటులోకి వచ్చింది. ఘన, ద్రవ వ్యర్థాలను పునర్వి యోగించేలా, శక్తి వనరులుగా తీర్చిదిద్ద డంలో సహకరించే ఈ విధానం, వ్యర్థాల నిర్వహణలోనూ అత్యంత కీలకంగా మార నుంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా నగ రంలో జీహెచ్ఎంసీతో కలిసి అందుబాటు లోకి ఐఐసీటీ పరిశోధకులు అమలు చేస్తు న్నారు. ఈ టెక్నాలజీ సాయంతో ఘన, వృక్షాల వ్యర్థాలను ప్రత్యేక పద్ధతిలో ప్రాసెస్ చేసి, బయో పెస్టిసైడ్‌గా వినియో గించుకునేలా డెవలప్ చేశారు.

యాక్సిలరేటెడ్ ఎనరోబిక్ కంపోస్టింగ్(ఏపీసీ) అంటే...

స్థానికంగా ఉత్పత్తి అయిన చెత్త చెదారాన్ని శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి, సంప్రదాయక పద్ధ తుల కంటే భిన్నంగా మరింత సమర్థవం తంగా కంపోస్ట్ తయారు చేసేందుకు టెక్నాల జీని ఐఐసీటీ డెవలప్ చేసింది. సేకరించిన చెత్తను ప్రత్యేకంగా డిజైన్ చేసిన యంత్రం ద్వారా చిన్న చిన్న ముక్కలుగా చేసి, వాటికి సేంద్రీయ ఎరువులను తయారు చేసేందుకు ప్రత్యేకమైన గుంతలలో పూడ్చి పెడతారు. అలా తయారైన కంపోస్టును పల్వరైజేషన్ విధానంలో ఆరబెట్టి ఎరువుల పొడిగా తయారు చేస్తారు. అలా ఉత్పత్తి చేసిన ఎరు వులను కిచెన్, హోం, టెర్రాస్ గార్డెన్‌లో విని యోగించే మట్టికి కలిపి వాడటం వలన మొక్కలకు మంచి పోషకాలతో పాటు, స్థాని కంగా ఉత్పత్తి అయిన చెత్త కూడా పునర్వినియోగంలోకి రానుంది. ప్రతి నెల 6 వేల కిలోల సేంద్రీయ ఎరువులను తయారు చేసేందుకు వీలుగా డెవలప్ చేయగా, ఇక్కడ స్థానికులకు పంపిణీ చేస్తున్నారు. అధికంగా ఉత్పత్తి అయితే, వీటిని విక్రయించుకోవడం వలన ఆదాయం పొందే వీలుంటుంది.

వ్యర్థాలకు చెక్..

గ్రేటర్ వ్యాప్తంగా 800-1000కి పైగా గేటెడ్ కమ్యూనిటీలు ఉన్నాయనే అంచ నాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రతి నెల ఒక్కో గేటెడ్ కమ్యూనిటీ నంచి 3000-4000 కేజీలు ఉత్పన్నమై భారీ మొత్తంలో సిటీలో చెత్త చేరుతుంది. ఈ క్రమంలో చెత్త నుంచి కంపోస్ట్ ఎరువును శాస్త్రీయంగా తయారు చేయడం వలన రవాణా, నిర్వ హణ ఖర్చులు తగ్గడంతో పాటు, కాలుష్య ప్రభావం కూడా తగ్గనుంది. అదే విధంగా కమ్యూనిటీలో వెలువడే వ్యర్థ జలాలను కూడా సీవరేజీ ప్లాంట్ల ద్వారా శుద్ధీ చేయడం వలన వాటిని గేటెడ్ కమ్యూనిటీ అవసరా లకు వినియోగించుకోవచ్చు. దీంతో స్థాని కంగా ఉండే భూగర్భ జలాలపై భారం తగ్గు తుందని, ట్యాంకర్ల ద్వారా నీటిని గార్డెనింగ్, క్లీనింగ్ పనులకు వినియోగించాల్సిన అవస రమే ఉండదంటున్నారు. సిటీలోని మాపిల్ టౌన్‌లో రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఏఏసీ ద్వారా ప్రతినెల 6 వేల కిలోల సాయిల్ కండిషనర్ ఉత్పత్తి చేస్తున్నారు.

పాదచారులకు భద్రత కల్పించరూ?

- 10 ప్రాంతాల్లో మధ్యలోనే నిలిచిపోయిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు

సిటీబ్యూరో, మార్చి 29(నమస్తే తెలం గాణ): పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తూ జీహెచ్ఎంసీలో పలు చోట్ల చేపట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని పాదచారులకు, వాహనదా రులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చేసేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం రూ.100 కోట్లతో 38 చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణా లకు శ్రీకారం చుట్టింది. తొలి విడతలో రూ.76.85 కోట్లతో 22 చోట్ల పనులను చేపట్టి 12 ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకువ చ్చారు. అయితే, 10 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో తీవ్రం జాప్యం నెలకొంది. సదరు ఏజెన్సీలకు నిధుల లేమితో పనులను సకాలంలో పూర్తి చేయలేక పోతున్నారు. ఉన్నతాధికారులు సైతం పురోగ తిలో ఉన్న ఎఫ్ఓబీలను నిర్ణీత గడువులో పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఫలి తంగా బంజారాహిల్స్ జీవీకే వన్ సమీపంలో లాంటి రద్దీ ప్రాంతాల్లో జరుగుతున్న ఎఫ్ఓబీ లతో పాదచారులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమిష నర్ జోక్యం చేసుకొని సకాలంలో ఎఫ్ఓబీ నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఫలితాల రివాల్యుయేషన్

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 30: ఉస్మానియా యూనివర్సిటీ పరి ధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలి తాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరు వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలి తాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, వచ్చే నెల 15వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవా లన్నారు. రూ.200 అపరాధ రుసు ముతో 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేప ర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 22వ తేదీలోగా తమ కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసు కోవచ్చని పేర్కొన్నారు.

ఏప్రిల్ ఆరో తేదీ నుంచి ఓపెన్ స్కూలింగ్ సెకండరీ పరీక్షలు

తెలుగు యూనివర్శిటీ, మార్చి 30: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సెకండరీ (పదో తరగతి), సీనియర్ సెకండరీ (పన్నెండో తర గతి) పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ ఆరో తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రాంతీయ సంచాలకులు పి.సుబ్ర హ్మణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ ఆరో తేదీన ప్రారంభమై మే 22వ తేదీ వరకు కొనసాగుతాయని వివరించారు. పరీక్షలు రాసే విద్యా ర్థులు హాల్ టికెట్లను ఎన్ఐఓఎస్ వెబ్ సైట్ www.nios.ac.in సందర్శించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. విద్యా ర్థులకు ఎన్ఐఓఎస్ జారీ చేసిన ఐడెం టిటీ కార్డులు, హాల్ టికెట్‌తో పాటు చెల్లుబాటయ్యే ఫొటో గుర్తింపు కార్డును తీసుకురావాలని, అదే విధంగా థియరీ పరీక్షల ప్రారంభానికి కనీసం 30 నిమిషాలు ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచిం చారు. ఏవైనా సమస్యలుంటే ఫోన్ నంబర్లు 040-2475 2859, 040-2475 0712లలో సంప్రదించాలని ప్రాంతీయ సంచాలకులు పి.సుబ్ర హ్మణ్యం తన ప్రకటనలో కోరారు.

నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి

- ఓయూలో ప్రధాన లైబ్రరీ ముందు బీఆర్ఎస్వీ నిరసన

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 30: టెట్ పరీక్షా ఫీజును తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన లైబ్రరీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లా డుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో టెట్ పరీక్ష ఒక్కో పేపర్‌కు ఫీజు రూ.200 మాత్రమే ఉండే దని గుర్తు చేశారు. ప్రస్తుత, కాంగ్రెస్ పార్టీ ఒక్కో పేపర్‌కు ఫీజును రూ.1000లకు పెంచిం దని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పోటీ పరీక్షల ఫీజుల భారం నిరు ద్యోగులపై పడనీయబోమని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఓట్లతోనే ప్రభుత్వం ఏర్పడిందని, నిరుద్యోగులకు భారమయ్యే ఫీజును పెంచడం దారుణమన్నారు. తక్షణమే టెట్ అభ్యర్థుల దరఖాస్తులను ఉచితంగా స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బొల్లు నాగరాజు యాదవ్, మిథున్, నాగేందర్, శ్రావ్య, విజయ్, బాలు, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ కోసం బీజేపీని ఓడించాల్సిందే..

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

చిక్కడపల్లి, మార్చి 30: రాజ్యాంగ మౌలిక సుత్రాలకు ప్రమాదం ఏర్పడిందని, పదేండ్ల మోదీ పాలనలో నియంతృత్వం రాజ్యమేలు తుందని, అప్రకటిత చీకటి పాలన కొనసాగు తుందని వామపక్ష నాయకులు అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో 11 వామపక్షాల ఆధ్వ ర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాద అంశంపై రాష్ట్ర సదస్సును శనివారం నిర్వహిం చారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు అధ్యక్షత వహించిన ఈ సద స్సులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆధారంగా ఎన్నికైన మోదీ ఆ విలువలనే తుంగలో తొక్కుతున్నారని, నిరంకుశ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోదీని, బీజేపీని ప్రశ్నించే వారిని, విమర్శించే వారిని సంహించడం లేదన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ ద్వారా దాడులు చేసి తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారని, జైళ్లకు పంపు తున్నారని మండిపడ్డారు. సీపీఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య మాట్లాడుతూ, పందేండ్ల మోదీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వారి ఆసంతృప్తిని మళ్లించేందుకు వైషమ్యాలు సృష్టించడం, కాదంటే నిరంకుశత్వాన్ని ప్రదర్శి స్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం, అంబానీ అదాని లాంటి బడా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెట్టేందుకు నిస్సిగ్గుగా వ్యహరి స్తున్నదని మండిపడ్డారు. ఏప్రిల్ 1 నుంచి 15 వరకు కార్పొరేటర్, మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో విస్తృత ప్రచారం చేయనున్నట్లు వామపక్ష నాయకులు తెలిపారు. ఈ సమావే శంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్య దర్శి పి.రంగారావు, న్యూ డోమ్రేసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర రావు, ఎన్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఏ.మధు, ఎంసీపీ ఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఎస్ యూసీఐ నాయకుల జానీ పాషా, ఆర్ఎస్‌సీ కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి ఎం.రమేశ్ రాజా తదిత రులు హాజరయ్యారు.

అభివాదం చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం నాయకులు వీరయ్య, వామపక్ష నాయకులు

రామానంద తీర్థ ప్రాంగణంలో పీవీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న విద్యార్థులు

పీవీ విగ్రహానికి పుష్పాంజలి

బేగంపేట్ మార్చి 30: తొలి తెలుగు ప్రధాని, బహుభాషా కోవిధుడు తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నర్సింహారావుకు శనివారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో దేశ అత్యున్నత పురస్కా రమైన భారత రత్నను ఆయన కుటుంబ సభ్యులు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ బేగంపేట్‌లోని శ్రీరామానంద తీర్థ మెమోరియల్ కమిటీ ప్రాంగణంలో పీవీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ క్రమంలో పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏఆర్ఎల్ టైర్స్‌తో జతకట్టిన ఆర్సీ బెంగుళూర్

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): ప్రముఖ టైర్ల ఉత్పత్తి సంస్థ ఏఆర్ఎల్ ఐపీఎల్-24 సంద ర్భంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూ ర్‌తో జతకట్టింది. ఈ పోటీల్లో భాగంగా అఫీషియల్ ఫార్మాన్స్ పార్టనర్‌గా వ్యవహరించేందుకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరిన ట్లుగా ఏఆర్ఎల్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సందర్భంగా ఏఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ అగర్వాల్ మాట్లాడుతూ, ఆర్సీబీతో భాగ స్వామ్యం కావడం సంతోషంగా ఉంద న్నారు. తమ వ్యాపార, వాణిజ్య కార్యాకలాపాల్లో ఇదొక మైలురాయిగా నిలుస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారంలో న్యాయ సదస్సు కీలకం

- నల్సార్‌లో కోర్ట్స్ అండ్ కాన్‌స్టిట్యూషన్‌పై సదస్సు

శామీర్‌పేట, మార్చి 30: రాజ్యాంగ చట్టం సమస్యలను పరిష్కరించడానికి ఈ సద స్సులో జరిగే చర్యలు ఎంతో కీలకమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగ రత్న అభిప్రాయపడ్డారు. నల్సార్ లా యూని వర్సిటీ - ఆజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయం - లా అండ్ అదర్ థింగ్స్ బ్లాగ్ ఆధ్వర్యంలో శని వారం నల్సార్ లా యూనివర్సిటీలో కోర్ట్స్ అండ్ కాన్‌స్టిట్యూషన్ (కోర్టులు మరియు రాజ్యాంగం) అనే అంశంపై రెండు రోజుల సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థ పౌరుల పరిశీలనలను తట్టుకోవాలన్నారు. సుప్రీం కోర్టు ఆవిర్భవించి 75 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా రాజ్యంగ ఆదర్శాల స్వాధీనంలో న్యాయ వ్యవస్థ యొక్క ప్రస్థానాన్ని ఆమె గుర్తు చేశారు. నోట్ల రద్దు కేసు, సీల్డ్ కవర్ న్యాయశాస్త్రం, వివాహ సమానత్వం, పునరు త్పత్తి హక్కులు ఎలక్టోరల్ బాండ్లు సహా గత ఏడాది కాలంలో వచ్చిన కీలక సుప్రీం కోర్టు తీర్పుల అవలోకనాన్ని సమర్పించారు. పంజాబ్‌లో మాదిరిగానే గవర్నర్లు నిరవధి కంగా శాసనసభ బిల్లులపై కూర్చునే సంద ర్భాల గురించి ఆమె హెచ్చరించారు.

సదస్సులో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న

గవర్నర్ పదవి యొక్క అత్యున్నత రాజ్యాంగ స్వభావాన్ని పునరుద్ఘాటించారు. బల పరీక్షను ప్రకటించడానికి గవర్నర్ వద్ద తగిన ఆధారాలు లేవని మహారాష్ట్ర అసెంబ్లీ ఉదంతాన్ని గవర్నర్ యొక్క రాజ్యాంగ విధుల అతిక్రమణగా ఎత్తిచూపారు. న్యాయాన్ని అందించడంలో న్యాయ వ్యవస్థ పాత్ర నుంచి న్యాయ వ్యవస్థ బలం ఎలా ఉద్భవిస్తుందో రాజ్యాంగం శాశ్వతమైనదనే సమ్మకంతో అందరు రాజ్యాంగానికి తమను తాము ఎలా అంకితం చేసుకోవాలో వివరిం చారు. కార్యక్రమంలో నల్సార్ లా యూనివ ర్సిటీ వీసీ కృష్ణదేవరావు, భారత సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రభట్, నేపాల్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సప్నా ప్రధాన్ మల్లా, పాకిస్తాన్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సయ్యదవ్ మన్సూర్ అలీ షా, తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, నల్సార్ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యుల్లతారెడ్డి, తదితరులు పాల్గొ న్నారు.

రాజేష్ ఖన్నాకు డాక్టరేట్

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): జేఎన్టీయూ ఫ్యాకల్టీగా, రచయితగా, సాంకేతిక విశ్లేషకుడిగా తెలంగాణ ఉద్యమ సమయంలో కీల కంగా వ్యవహరించిన ఉద్యమకారుడు భూత్కూరి రాజేష్ ఖన్నాకు జేఎ న్టీయూ హైదరాబాద్ డాక్టరేట్ ప్రదానం చేసింది. పవర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రీయల్ డ్రైవ్స్ స్పెషలైజేషన్‌లో పరిశోధనలు చేయగా, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ డాక్టరేట్‌ని ప్రదానం చేసింది. డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ సిస్ట మ్స్‌పై సోలార్, విండ్, ఇతర హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్స్ ద్వారా పవర్‌ని జనరేట్ చేయడం వాటన్నింటినీ సమర్థవంత మైన పవర్ ఎలక్ట్రానిక్స్ కన్వర్టర్లు, ఇన్వెర్టర్ల ద్వారా ఎలక్ట్రిక్ గ్రిడ్‌కి అను సంధానం, ఎలక్ట్రిక్ గ్రిడ్‌ని వర్చువల్ ఎలక్ట్రిక్ మెషీన్‌గా పరిగణించి, తద్వారా పవర్ అనేది గ్రిడ్ నుంచి డీసీ లోడ్స్‌కి ఎలా ప్రవహిస్తోంది? డీసీ జన రేషన్ నుంచి గ్రిడ్‌కి ఎలా ప్రవహిస్తోం దనీ?, ఆ పవర్‌ని వివిధ రకాల పద్ధ తులు, టెక్నిక్స్ ద్వారా ఎలా సమర్థవం తంగా కంట్రోల్ చేయవచ్చని? ఆధు నిక పద్ధతులను సిమ్యులేషన్, ఎక్స్‌ప రిమెంటేషన్ ద్వారా నిరూపించినం దుకు ఈ డాక్టరేట్ దక్కినట్లుగా రాజేష్ ఖన్నా పేర్కొన్నారు. సూపర్ వైజర్ డా. పూనం ఉపాధ్యాయ, స్వర్గీయ డా. జే అమర్‌నాథ్, ఈఈఈ విభా గపు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు.

ముత్యాలబాగ్‌లో ఉన్న ముత్యాల గోవిందరాజులు సమాధిని కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గోవింద రాజులు నాయుడు సమాధి కూల్చివేత

- స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీదేవి భర్త, కుటుంబ సభ్యుల సమాధులు ధ్వంసం

హిమాయత్‌నగర్, మార్చి 30: భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీదేవి భర్త ముత్యాల గోవింద రాజులు నాయుడు సమాధిని ఓ అపార్ట్‌మెంట్ సొసైటీ సభ్యులు కూల్చివేసిన ఘటన నారా యణగూడ పీఎస్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం, హైదర్‌గూడ, ముత్యాలబాగ్‌లోని ఆర్‌కేఎస్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో ఉన్న ముత్యాల గోవిందరాజులు, ఆయన కుటుంబ సభ్యుల సమాధులు ఉన్నాయి. ఆ అపార్ట్‌మెంట్ సొసైటీ సభ్యులు శనివారం కూల్చివేయించారు. ముత్యాల గోవింద రాజులు నాయుడు కుటుంబీకులకు చెందిన భూమిలోనే సమాధులు కట్టారని, కాలక్రమేణ ఆ భూమిని డెవ లప్‌మెంట్ కోసం ఇచ్చారని ముత్యాలబాగ్ బస్తీకి చెందిన అనిల్ తెలిపారు. అపార్ట్‌మెంట్ నిర్మాణం కంటే ముందు ఇక్కడ సమాధులు ఉన్నాయని ఇప్పుడు వాటిని తొలగించి ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు సొసైటీ సభ్యులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహ నీయుల సమాధులకు రక్షణ కల్పించి, సమాధులను కూల్చివేసిన సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు అనిల్ ఫిర్యాదు చేశారు.

వాటర్ ట్యాంకర్ అదనపు డ్రైవర్లకు అవగాహన

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలం గాణ): నగరంలో భూగర్భ జలాలు అడుగం టిపోయి, ట్యాంకర్లకు డిమాండు ఏర్పడిన నేపథ్యంలో జల మండలి అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కొత్తగా 20 ఫిల్లింగ్ స్టేషన్లు, మూడో షిఫ్ట్ ఏర్పాటు చేసి అదనపు ట్యాంకర్లను, డ్రైవర్లను సమకూర్చు కొని నగరంలో మంచినీటిని సరఫరా చేస్తు న్నారు. దీనిపై జలమండలి అధికారులు శని వారం ప్రత్యేకంగా నియమించుకున్న అద నపు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ సూచన మేరకు జీహెచ్ఎంసీ నుంచి 200 మంది డ్రైవర్లను సమకూర్చుకుం టున్నామని, దీనికి జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ అంగీకరించారని జల మండలి అధికారులు తెలిపారు. కొత్తగా వచ్చిన డ్రైవ ర్లకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని రాత్రి వేళ ల్లోనూ సరఫరా చేసే విధానంపై అవగాహన కల్పించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో మూడో షిఫ్ట్‌లో ట్యాంకర్ల ద్వారా నీటిని సర ఫరా చేస్తున్నారు. శుక్రవారం ఒక్క రోజే 800 ట్రిప్పుల ద్వారా నీరు అందించామని అధికా రులు తెలిపారు. రాత్రి వేళల్లో ట్యాంకర్లు బుక్ చేసుకోవాలని వాణిజ్య వినియోగదారులకు అధికారులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆప రేషన్ డైరెక్టర్లు స్వామి, విజయ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా తీసుకున్న ట్యాంకర్ల డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న జలమండలి అధికారులు

రాత్రి వేళల్లో ట్యాంకర్ల బుకింగ్‌కు అవకాశం

ఘనంగా శ్రీవైభవ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): మియాపూర్‌లోని ప్రశాంత్ నగర్ శ్రీపద్మా వతి, గోదాదేవి సమేత శ్రీవైభవ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. సౌతిండియా షాపింగ్ మాల్ అధినేత పొట్టి వెంకటేశ్వర్లు - సుజాత, సత్యనారా యణ - మాలతి, ప్రసాదరావు - దివంగత పద్మావతిలు స్థానికంగా ఉన్న శ్రీ సీతారామాంజ నేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో మార్చి 27న శాస్త్రోక్తంగా ప్రాణప్రతిష్ట చేయగా, శని వారం ఉదయం 11.30 గంటలకు చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల చేత శ్రీవైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం, అన్న ప్రసాద వితరణ చేశారు.



ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా భరత్ రెడ్డి

సిటీబ్యూరో, మార్చి 30(నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియే షన్ అధ్యక్షుడిగా మారం భరత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 29న నామినేషన్ల ప్రక్రియ, 30న ఉపసంహరణ ప్రక్రియ ఉండగా, అన్ని పోస్టులకు గాను పరిమితమైన నామి నేషన్లు రావడంతో ఎన్నికల అధికారి జీవీ హనుమంతరావు ఎన్నికలను ఏకగ్రీవంగా ప్రకటిం చారు. ఈ ఎన్నికల్లో సెక్రటరీ జనరల్‌గా చోళ ఓంప్రకాష్ యాదవ్, కోశాధికారిగా ప్రసాద్ రావు, సహాధ్యక్షులుగా మదన్‌మోహన్ రావు, ఇతర కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. కాగా, నూతన కమిటీ 2027 వరకు కొనసాగనున్నట్లుగా ఎన్నికల అధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.